

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 119
పేజీలు : 3

ఆదివారం, జనవరి 18, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## రిజర్వేషన్లు ఖరారు

**- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా ,జనవరి 17, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ మరియు ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెలిపారు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మరియు నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ :లోలి మొత్తం 60 వార్డులున్నాయి. వీటిలో ఎస్టీ 11, ఎస్సీ 12, బీసీ 7, సాధారణ మహిళలు 30 మరియు అన్‌రిజర్వ్డ్ 14 వార్డులు ఉన్నాయి. ఎస్టీ వార్డులు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32 గా ఖరారు అయ్యాయి. వీటిలో మహిళలు 34, 52, 31, 23, 9, జనరల్ వర్గానికి 20, 33,

మిగతా 3లో

## నేడు ఖమ్మంకు సీఎం రాక



- రూ. 362 కోట్ల అభివృద్ధి పనులకుశంకుస్థాపనలు
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి



**టీ మీడియా,జనవరి17, ఖమ్మం రూరల్:**ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం రాత్రి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పైలాన్ ఆవిష్కరణ, నర్సింగ్ కళాశాల వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎటువంటి తప్పులు

మిగతా 3లో



## కదులుతున్న అరుణ సైన్యం

**నేడు సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ**



**టి మీడియా, జనవరి 17,ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు సర్వం సిద్ధమైంది. జనవరి 18న ఆదివారం ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరగనుంది. ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ బహిరంగ సభకు ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఖమ్మం జిల్లాలో ఇంత వరకు ఏ రాజకీయ పార్టీ నిర్వహించని

మిగతా 3లో

## పెండింగ్ పూర్తి చేయాలి

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ**

**టీ మీడియా,జనవరి17, ఖమ్మం:**పెండింగ్ నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం నగరాన్ని



మిగతా 3లో








## గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టకు సర్పంచ్ విరాళం

**టీ మీడియా , జనవరి 17, ముదిగొండ** :ముదిగొండ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వెలిసిన గ్రామదేవతలు గంగమ్మ తల్లి, కట్ట మైసమ్మ తల్లి, మరియు పేరంటాలమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవానికి గ్రామం ముస్తాబవుతోంది. ఈ పవిత్ర కార్యక్రమ నిర్వహణకు మరియు అన్నదాన కార్యక్రమం, అర్చకుల ఖర్చుల నిమిత్తం గ్రామ సర్పంచ్ తోట వెంకటేశ్వరరావు తన ఉదారతను చాటుకున్నారు.సర్పంచ్ తోట వెంకటేశ్వరరావు 6 లక్షల రూపాయల నగదును గ్రామ పెద్దల సమక్షంలో శనివారం అందజేశారు. విగ్రహ ప్రతిష్టాపన మరియు అన్నదాన కార్యక్రమం ఫిబ్రవరి 21వ తేదీన ఘనంగా జరగనుంది. 17వ తారీఖు నుంచే ఈ ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు వార్డు మెంబర్లు తోట రామారావు, కొత్తపల్లి నాగార్జున, వట్టె వీరభద్రం, రాగం నాగేశ్వరరావు, జైపాల్ రెడ్డి, మునగంటి ఎల్లయ్య, కొండలు, సంగయ్య, ఒట్టే వెంకటరామయ్య, వార్డు మెంబర్లు వెంకటనారాయణ, షేక్ గౌస్, వట్టె వెంకటేశ్వర్లు గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని, ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ కలిసి విజయవంతం చేయాలని సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

**-సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి**



**టీ మీడియా, జనవరి 17, తిరుమలాయపాలెం :** జనవరి 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను ఘనంగా విజయవంతం చేయాల్సిందిగా మండల కాంగ్రెస్ నాయకులు జూపేడ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ఈ పర్యటన దోహదపడుతుందన్నారు. పాలేరు నియోజకవర్గంతో పాటు జిల్లావ్యాప్తంగా రైతులు, మహిళలు, యువతకు సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు ఈ పర్యటన ద్వారా లభించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లాకు కొత్త అభివృద్ధి ప్రణాళికలు, కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం పర్యటనను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వనవాసం నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసి సీఎం పర్యటనను చారిత్రాత్మకంగా నిలిపేలా అందరూ కృషి చేయాలని తిరుమలాయపాలెం మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలిస్తున్నట్లు ఆయన కోరారు.

## సుబ్లేడు గ్రామంలో సీఎం కప్ క్రీడా పోటీలు



**టీ మీడియా ,జనవరి 17, తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో జనవరి 21 మరియు 22 తేదీల్లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి తెలిపారు.సుబ్లేడు, ఇస్లావత్ తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి, మహదాపురం గ్రామాలకు చెందిన ఆసక్తి గల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని నిర్వాహకులు వెల్లడించారు.ఈ క్రీడా పోటీలు 21 మరియు 22 తేదీల్లో సుబ్లేడు గ్రామంలో జరగనున్నాయి. పాల్గొనదలచిన క్రీడాకారులు ఎటువంటి రుసుము లేకుండా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవడం తప్పనిసరి అని తెలిపారు.ఈ పోటీలు గ్రామ సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.యువతను ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ప్రోత్సహించడంతో పాటు గ్రామస్థాయిలో క్రీడలకు ప్రాధాన్యం పెంచడమే సీఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువజన సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# లాటరీ ద్వారా మహిళా రిజర్వేష ఖరారు

**- జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**






**టీ మీడియా , జనవరి 17, ఖమ్మం :**లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూలి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి ఐక్యంగా కృషి చేద్దాం

**- సర్పంచ్ హీరాలాల్**

**టీ మీడియా,జనవరి17, సింగరేణి (కారేపల్లి) :** భాగ్యనగర్‌తండా పంచాయతీ అభివృద్ధి పార్టీలకు అతీతంగా ఐక్యంగా కృషి చేద్దామని సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. భాగ్యనగర్ తండా గ్రామసభ శనివారం సర్పంచ్ భానోత్ హీరాలాల్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగింపు వంటి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో రహదారులన్ని సీసీ రోడ్లుగా మార్చి రహదారి ఇబ్బందులను తొలగించనున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా గ్రామస్తులు స్థానిక ఉద్యోగులు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ జీపీవో బి.సుమతి పాల్గొన్నారు.

## ఘర్షణలకు పాల్పడితే సహించేది లేదు

**ఇరు వర్గాలకు చెందిన 20 మందిపై బైండోవర్,**

**14 మందిపై కేసు నమోదు.**

**శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యం : ఎస్సై గోపి**



**టీ మీడియా,జనవరి17, సింగరేణి (కారేపల్లి):**మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలో ఓటమిని జీర్ణించుకోలేక గెలిచిన సర్పంచ్ మద్దతుదారులపై ప్రత్యర్థి, అనుచరులు దాడులకు పాల్పడడంతో గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని ఫిర్యాదు అందుకున్న కారేపల్లి పోలీసులు శనివారం కేసులు నమోదు చేశారు.ఘర్షణకు పాల్పడ్డ ఇరు వర్గాలను హెచ్చరించారు.కారేపల్లి ఎస్సై బైరు గోపి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పోలంపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికలు ముగిసిన అనంతరం ఓటమిపాలైన ప్రత్యర్థి,వారి అనుచరులతో కలిసి సర్పంచ్ మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారని ఇరు వర్గాల ఫిర్యాదును పరిశీలించి14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఘర్షణలకు పాల్పడకుండా సుమారు 20 మందిని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు స్పష్టం చేశారు. బైండోవర్ చేసిన వ్యక్తులు ఎవరైనా ఘర్షణకు కానీ దాడులకు పాల్పడితే 2 లక్షల రూపాయలు జరిమానా అయిన సంవత్సరం పాటు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు.

# అక్రమ రహదారులు, అర్ధరాత్రి లోడింగ్

**-మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా**

**-రేణుక అక్షరమండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్**



**టి మీడియా, జనవరి 17,మణుగూరు:**మండలంలోని తిర్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇసుక ర్యాంపుల్లో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకున్న మిషన్ డ్రైవర్ మృతి పలు అనుమానాలకు తావిస్తోందని రేణుక అక్షర మండలి అధ్యక్షురాలు ఆరోపించారు. అతను స్నానానికి వెళ్లి ప్రమాద వశాత్తు చనిపోయాడా, లేక ఎవరైనా చంపారా అన్న అనుమానాలు సోషల్ మీడియాలో జరిగిన ప్రచారాలతో వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గు తేల్చాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక ర్యాంపుల్లో జరుగుతున్న అక్రమ వ్యవహారాలే ఈ మరణానికి కారణమై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆరోపించారు. రాంపుల పేరుతో అక్రమ రహదారులు నిర్మించి, గోదావరి వాగులను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. లారీల రాకపోకల కోసం నిబంధనలకు విరుద్ధంగా మట్టి, ఇసుకతో అడ్డగోలు నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. వే బిల్లులు లేకుండా హైదరాబాద్ తదితర పట్టణాలకు ఇసుక తరలింపు యథేచ్ఛగా సాగుతోందని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కి కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. అర్ధరాత్రి రెండు గంటలు దాటిన తర్వాత కూడా లోడింగ్ పనులు చేయిస్తున్నారని కార్మికులు వాపోతున్నారన్నారు. నిద్రాహారాలు లేకుండా పని చేయించడం వల్లే ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల సహజ సంపదైన ఇసుకను బయటి వ్యక్తులు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాల్సిన ర్యాంపులు శ్రమ దోపిడీ కేంద్రాలుగా మారాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చి మృతి చెందిన బాధితుడి కుటుంబానికి న్యాయం జరగాలంటే పారదర్శక విచారణ తప్పనిసరిగా జరగాలని డిమాండ్ చేశారు. అనుమానాస్పద మృతిగా కాకుండా అన్ని కోణాల్లో కేసు నమోదు చేయాలని కోరారు. రాంపుల్లో పనిచేస్తున్న కార్మికులకు భద్రతా ప్రమాణాలు లేవని పలువురు పేర్కొన్నారు. ప్రమాద బీమా, వైద్య సదుపాయాలు ఏవీ కల్పించడం లేదని బాధితులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మరో ప్రాణం పోకముందే ప్రభుత్వం స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణాపై గతంలో ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టర్లకు కొందరు అధికారుల అండదండలు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖలతో సంయుక్త విచారణ జరపాలని డిమాండ్ చేసారు. బాధితుల కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని పూనేం సరోజ స్పష్టం చేశారు. కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ర్యాంపు అనుమతులు రద్దు చేయాలని కోరారు. లేదంటే ప్రజా సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇసుక దోపిడీకి అడ్డుకట్ట వేయకపోతే మరిన్ని విషాదాలు తప్పవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత ,డేరంగుల సుజాత, రెడ్డి బోయిన రేణుక, బాడిశ పార్వతి ,సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

